క్లుప్తంగా

ఎన్‌ఆర్‌ఐ కుటుంబానికి మంత్రి పరామర్శ



సంగాని శ్రీయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట రూరల్ : మండలంలోని బాలెంల గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ సంగాని రజినీకాంత్ కుటుంబాన్ని శనివారం మంత్రి జగదీష్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. రజినీకాంత్ – శివకల్యాణి దంపతుల కుమార్తె సంగాని శ్రీయ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంగాని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాసనాయుడు తదితరులు ఉన్నారు.

60 ఏళ్ల సమస్యలకు ప్రత్యేక రాష్ట్రంలో పరిష్కారం



గౌరీశంకర్‌ను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

సూర్యాపేట : విశ్వబ్రాహ్మణ సమాజం 60 ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు తెలంగాణ రాష్ట్రంలో పరిష్కారం లభిస్తోందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. శనివారం సూర్యాపేటలో విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులతో మాట్లాడారు. బడుగు వర్గాలకు అండగా నిలిచిన కేసీఆర్‌కు విశ్వకర్మీయులు అండదండగా నిలవాలని కోరారు. నేత, గీత కార్మికులకు ఇస్తున్నట్లుగా 50 ఏళ్లు దాటిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ స్కీమ్ వర్తింపచేసేందుకు, విశ్వకర్మ చేతివృత్తుల వారికి ఉచిత కరెంట్ ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కట్టోజు గోపి, జిల్లా కోశాధికారి కేశవరావు, కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు జనగాం వీరాచారి పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్ దామోదర్‌రెడ్డి అడ్డా



మొండికత్తి వెంకటేశ్వర్లుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దామోదర్‌రెడ్డి

సూర్యాపేట : రాజీవ్‌నగర్ ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండడమే కాకుండా దామన్న అడ్డా అని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేటలోని పలు వార్డుల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్స్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ దళితుల పక్షపాత పార్టీ అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత దళితులకు ఇళ్లు కట్టిస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పెద్దిరెడ్డి రాజా, పిట్ట రాంరెడ్డి, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

సూర్యాపేట రైతు సమన్వయ సమితి పట్టణ కన్వీనర్ మొండికత్తి వెంకటేశ్వర్లు (ఎంవీఎల్) శనివారం బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వెంకటేశ్వర్లుతోపాటు 300 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఎస్పీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం

సూర్యాపేట: బహుజన సమాజ్ పార్టీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ అన్నారు. శనివారం 6వ, 41వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అగ్రకులాలకు చెందిన నాయకులకు హత్యా రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. అభివృద్ధి పేరుతో మంత్రి జగదీష్ రెడ్డి వేలకోట్ల రూపాయలు సంపాదించుకొని, నేడు ఎన్నికలకు ఓట్లు కొనుగోలు చేయాలని చూస్తున్నారని అన్నారు. 90 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాలంటే బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన దాదాపు 500 మంది బీఎస్పీలో చేరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగానాయక్, అన్నెపర్తి రాజేష్, బీఎస్పీ జిల్లా నాయకులు కుంభం నాగరాజు, మీరా అక్బర్, పగిళ్ల శరత్, తాటి నర్సయ్య, సంధ్య, రాపోలు మహేష్, టింగల్కర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వట్టె జానయ్య

మంత్రినైనా ప్రజా సేవకుడినే..



సూర్యాపేట : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న మంత్రి



ఆత్మకూర్ (ఎస్) : కొత్తతండా వాసులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జగదీష్‌రెడ్డి

• మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : నేను మంత్రినైనా మీతోపాటు ప్రజా సేవకుడినే అని మంత్రి, సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సఫాయి కార్మికులతో అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో పని చేస్తున్న సఫాయి కార్మికులను ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కృష్ణా టాకీస్, వాణిజ్య భవన్ సెంటర్‌లో కలిసి ఓట్లను అభ్యర్థించారు. స్వచ్ఛ సూర్యాపేటగా పట్టణానికి పేరు ప్రఖ్యాతలు రావడంలో సఫాయి కార్మికులు కృషి మరువలేనిదన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.6,800 జీతం ఇచ్చే వారని, ఇప్పుడు రూ.15,800కు పెంచుకున్నామన్నారు. నాటి పాలకులు సఫాయి కార్మికులంటే చిన్నచూపు చూసేవారని, కనీస వేతనం ఇచ్చే వారు కాదని తెలిపారు. రాబోయే రోజుల్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంతో సూర్యాపేటలో స్వచ్ఛతకు మరో అడుగు పడనుందన్నారు. పట్టణ ప్రజలు సహకరించడంతోనే చెత్త సేకరణలో సూర్యాపేట ఉత్తమ స్థానంలో నిలిచిందని తెలిపారు. సూర్యాపేట పేరు లేకుండా కేంద్రం, రాష్ట్రం నుంచి అవార్డులు ఉండవన్నారు. తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి చేసి ఆదాయం పొందుతున్న ఏకైక మున్సిపాలిటీ సూ ర్యాపేట అని తెలిపారు. తనను మరోసారి గెలిపిస్తే వెంటనే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

దివ్యాంగులను గౌరవించిన సీఎం కేసీఆర్

దేశంలో దివ్యాంగులను గౌరవించిన ఒకే నాయకుడు కేసీఆర్ అని మంత్రి, సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత లేదని స్పష్టమైందన్నారు. ఒక్కో వికలాంగుడు ఒక్కో కేసీఆర్ కావాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటేసి విజయంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.



సూర్యాపేట : మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

కూరగాయల వ్యాపారులకు అండగా ఉంటా

సూర్యాపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్వహణలో కూరగాయల వ్యాపారాలు చేసే సోదరీమణుల సూచనలను శిరసావహిస్తానని బీఆర్‌ఎస్ సూర్యాపేట అభ్యర్థి జగదీష్ రెడ్డి తెలిపారు. శనివారం మార్కెట్‌లో కూరగాయలు వ్యాపారులతో మాట్లాడారు. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ.. మహిళా వ్యాపారులు పడుతున్న ఇబ్బందులు చూడలేకే మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. ఇలాంటి మార్కెట్ దేశంలో మరెక్కడా లేదన్నారు. వ్యాపారులకు అండగా ఉంటానని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

అభివృద్ధే నా అభిమతం

సూర్యాపేట అభివృద్ధే తన అభిమతమని.. దేశం అబ్బురపడేలా అభివృద్ధి చేసేందుకు ఎంత దూరమైనా వెళ్తానని మంత్రి, సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం సద్దుల చెరువు ట్యాంక్ బండ్‌పై వాకింగ్ చేస్తూ మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడారు. గడిచిన పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకుడు గండూరి ప్రకాష్ ఉన్నారు.

సంపూర్ణ మద్దతు మీకే..

గతంలో అభివృద్ధికి నోచుకోని సూర్యాపేట.. మీరు వచ్చిన తర్వాతే అభివృద్ధి చెందిందని జగదీష్ రెడ్డిని మార్నింగ్ వర్కర్స్ కొనియాడారు. బీఆర్‌ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

సూర్యాపేటలో మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని మంత్రి సతీమణి సునీత అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో శనివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. మరోవైపు ఏడో వార్డులో జగదీష్ రెడ్డి కుమారుడు వేమన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.

చివ్వెంల : పేదల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం చివ్వెంల మండల పరిధిలోని బి.చందుపట్ల, మొగ్గయ్యగూడెం, భీమ్లాతండాలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 60 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 10 ఏళ్లలో చేసి చూపించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా బి.చందుపట్ల ఎంపీటీసీ కోడి బండ్లయ్య మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్ రావు, సర్పంచ్ బోయిళ్ల కృష్ణ, బాబు నాయక్, అబ్బులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

ఆత్మకూర్ (ఎస్) : కొత్తతండాలో మంత్రి జగదీష్ రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



సూర్యాపేట : కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి



బి.చందుపట్ల ఎంపీటీసీ కోడి బండ్లయ్యకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేటలో దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేసిన అధికారులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, పట్టణ సీఐ రాజశేఖర్ డీపీఆర్‌ఓ ఎ.రమేష్‌కుమార్, సీసీఎస్ సీఐ నాగార్జున, ఎస్ఐ రవీందర్ తమ ఓటును వేశారు. వీరితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోరారు.



సిరా చుక్క చూపుతున్న డీఎస్పీ నాగభూషణం, సీఐ రాజశేఖర్ తదితరులు

మోసపూరిత కాంగ్రెస్‌ను నమ్మకండి

పెన్‌పహాడ్ : మోసపూరిత కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మవద్దని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శనివారం అనాజిపురం, దోసపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. అధికార దాహంతో కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇస్తోందని అన్నారు. సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలిపాడని తెలిపారు. కాంగ్రెస్ కుట్రలను అర్థం చేసుకొని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, దొంగరి సుధాకర్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, లక్కపాక నర్సయ్య, జగన్, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బడుగుల లింగయ్యయాదవ్

బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీనే సీఎం



కుక్కడం గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ఉలాస్ జగదీశ్వర్, కడియం రామచంద్రయ్య



లక్ష్మాపురంలో కడియం రామచంద్రయ్య సమక్షంలో బీజేపీలో చేరుతున్న కార్యకర్తలు

మద్దిరాల : తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీ వ్యక్తే సీఎం అవుతారని గోవా బీజేపీ ఎమ్మెల్యే ఉలాస్ జగదీశ్వర్ అన్నారు. శనివారం కుక్కడం, గుమ్మడవెల్లి గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కోసం నిర్వహించిన ప్రచారంలో మాట్లాడారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రామచంద్రయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నూతనకల్లు : బీజేపీని ప్రజలు ఆదరించాలని బీజేపీ గోవా శాసనసభ్యుడు ఉలాస్ జగదీశ్వర్ అన్నారు. శనివారం నూతనకల్లులో బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కోసం నిర్వహించిన ప్రచారంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

నాగారం : లక్ష్మాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు శనివారం తిరుమలగిరిలో కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శాగంటిసాగర్‌తో పాటు మరికొంత మంది బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, దేశగాని నర్సయ్య, శాగంటి శ్రీను పాల్గొన్నారు.

గెలిపిస్తే ఆరు గ్యారంటీలు అమలు

మద్దిరాల : కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన ఏఐసీసీ సభ్యురాలు శివాజీమిశ్రా అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పోలుమల్ల, చందుపట్ల గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి మందుల సామేల్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిమల్లు, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, కవిత, భూతం చలం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో బీజేపీ గెలుపు ఖాయం



పిల్లలమర్రిలో మాట్లాడుతున్న సంకినేని



బీజేపీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని

• సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని

దురాజ్‌పల్లి : సూర్యాపేటలో బీజేపీ గెలవడం ఖాయమని, సూర్యాపేట గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడానికి నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారని బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం బోరింగ్ తండా, సూర్యాపేట మండలం దుబ్బతండా, రామచంద్రపురం, పిల్లలమర్రిలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అవినీతి బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అందరూ కలిసి రావాలని, భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బీఆర్‌ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తారని, కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలను కూడా తన అనుచరుల ద్వారా అమ్ముకున్నారని, గుట్టలు, చెరువులు, ప్రభుత్వ భూములను కబ్జాలు చేశారని ఆయన ఆరోపించారు. సూర్యాపేట చుట్టూ ఎటు చూసినా ఆయన భూములే ఉన్నాయన్నారు. ప్రజల మద్దతుతో పాటు జనసేన, ఎమ్మార్పీఎస్ మద్దుతూ బీజేపీకి ఉందని.. ఈసారి గెలుపు ఖాయమన్నారు. గెలిచిన వెంటనే ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు.

పార్టీలో పలువురి చేరిక..

నాగులపహాడ్, మున్యానాయక్ తండా, పట్టణంలోని 6వ వార్డు గిరినగర్, 4వ వార్డు పాండుతండాలకు చెంది 200 కుటుంబాలు శనివారం సంకినేని సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



సంగెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తిరుమలగిరి : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ధూపటి రవీందర్, పొన్నం వెంకన్న, సర్పంచ్‌లు దేవా, శ్రీనునాయక్, కోఆప్షన్‌సభ్యులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌ను గెలిపించాలని సంగెంలో శనివారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒంటెల కృష్ణ, సర్పంచ్ ఏశమల్ల సుశీలసామేలు, ఎంపీటీసీ ఎలేజర్, నాయకులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం కుంచమర్తిలో ఎంపీపీ, అర్వపల్లిలో జెడ్పీటీసీ ప్రచారం నిర్వహించారు. కొమ్మాలలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కోడూరులో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, కాసర్లపహాడ్‌లో బొడ్డు రామలింగయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్, తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ భవాని శ్రీనివాస్ గౌడ్ బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు.

నాగారం : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం నాగారం, నాగారంబంగ్లా, వర్ధమానుకోట, ఈటూరు, ఫణిగిరి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, కడియం పరమేశ్వర్ పాల్గొన్నారు.

మద్దిరాల : ఎమ్మెల్యే కిషోర్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు దుగ్యాల రఘురాం అన్నారు. శనివారం రెడ్డిగూడెంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత శ్రవణ్‌కుమార్, తాండారి ప్రతాప్, బెడద వెంకన్న, చాపల వెంకన్న, దగ్గుల వెంకన్న పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

చివ్వెంల : రాష్ట్రస్థాయి హ్యాండ్, ఫుట్‌బాల్ పోటీలకు మండల గురుకుల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బి.పుండరికచారి తెలిపారు. ఈ నెల 20న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన అండర్–14 హ్యాండ్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి ఆర్.సాయికుమార్, అండర్–17 విభాగంలో 8వ తరగతి విద్యార్థి ఎం.అఖిల్ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. అదే విధంగా నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్–17 ఫుట్‌బాల్ పోటీల్లో 9వతరగతి విద్యార్థి ఆర్.గౌతమ్ ప్రతిభ కనబర్చాడని పేర్కొన్నారు. దీంతో వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

తుంగతుర్తిలో ఎగిరేది గులాబీ జెండానే

• తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్

అర్వపల్లి : తుంగతుర్తి గడ్డపై మళ్లీ ఎగిరేది గులాబీ జెండాయేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి జాజిరెడ్డిగూడెంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను గత పదేళ్లుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తన గెలుపునకు దోహదపడతాయని చెప్పారు. ఎన్నికలు కాగానే గ్రామంలో రూ.50 లక్షలతో ఆర్చి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, కొప్పుల సోమిరెడ్డి, పెద్ది శ్రీనివాస్, లొడంగి నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దు

నూతనకల్లు : మోసపూరిత కాంగ్రెస్ వాగ్దానాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించి మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందాలంటే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవారెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బద్దం ప్రశాంత్‌రెడ్డి, గుగులోత్ నర్సింగ్ నాయక్, పన్నాల సైదిరెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తాయని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి, కల్లెట్లపల్లి శోభన్ బాబు, సందీప్ నేత, నాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మద్దిరాల : మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన బీఎస్పీ నాయకులు పాల్వాయి ఉపేందర్, కొండ శేఖర్, పాల్వాయి ప్రకాష్, అంబేద్కర్, మహేష్, రాంబాబు, సురేష్, వెంకటేష్‌లు శనివారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోల్కొండ మల్లేష్, రవి, అవిలయ్య, వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.



జాజిరెడ్డిగూడెంలో ప్రచారంలో పాల్గొన్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కిషోర్



నూతనకల్లులో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్



నూతనకల్ : ప్రచార ర్యాలీకి హాజరైన జనం



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిషోర్



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మద్దిరాల నాయకులు

సంక్షిప్త సమాచారం

రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

అర్వపల్లి : రాజకీయ లబ్ధికోసమే తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకుడు బందెల అర్వపల్లి, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకుడు దాసరి హేమంత్‌కుమార్ అన్నారు. శనివారం అర్వపల్లిలో జరిగిన బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యేగా కిషోర్ గత పదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు దాసరి భిక్షం, గంగదెరి శ్రీను, కుంకుడుపాల రవి, అర్జున్, గోళ్ల రాజుశేఖర్, డి. యాదగిరి, వెంకన్న, రామకృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అందాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ హన్మంతు యాదవ్ కోరారు. శనివారం తిరుమలగిరిలో ఇంటింటికీ తిరిగి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి, కొండా సోమయ్య, జ్యోతిరెడ్డి, వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

మాదిగల అభ్యున్నతికి చేసింది శూన్యం

అర్వపల్లి : మాదిగల అభ్యున్నతికి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు చేసింది శూన్యమని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు గంగదెరి వెంకట్ విమర్శించారు. అర్వపల్లిలో శనివారం జరిగిన సమావేంలో ఆయన మాట్లాడారు. రెండు పర్యాయాలు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పనిచేసిన సామేలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్కరిని ఆదుకోలేదని చెప్పారు. ఈ సమావేశంలో మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గడ్డం వెంకన్న, బొర్ర శైలేందర్, సూరారపు బాలస్వామి, ప్రవీన్, నవీన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

రాజిరెడ్డి పోరాటం మరువలేనిది

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దాయం రాజిరెడ్డి చేసిన పోరాటం మరువలేనిదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాయం విక్రం రెడ్డి అన్నారు. శనివారం వెంపటిలో దాయం రాజిరెడ్డి 45వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మురగుండ్ల లక్ష్మయ్య, న్యాయవాది గుగులోతు రాజారాం, ఝాన్సీరాజిరెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు తొట్ల ప్రభాకర్, కోట రామస్వామి, సాయిలు, కొండగడుపుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

గీతారెడ్డికి పీహెచ్‌డీ పట్టా ప్రదానం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాలకు చెందిన పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఏపీలోని విజయవాడలో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో గీతారెడ్డికి ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగం నందు పీహెచ్‌డీ పట్టాను సినీనటుడు మురళీమోహన్ అందజేశారు. ఆమె ప్రస్తుతం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు ఆమెను అభినందించారు.